# చందర్ నామినేషన్‌తో గులాబీ మయమైన ఖనీ రోడ్లు..!

**(అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించి నామినేషన్ కు బయలుదేరిన బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్)**

**జనం...జనం... ప్రభంజనం**

**వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు**

**గులాబీ మయమైన ప్రధాన రహదారులు**






పెద్దపల్లి జిల్లా: నవంబర్. 9 (వాయిస్ టుడే) గోదావరిఖని తన నామినేషన్ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజకవర్గ అభ్యర్థి కోరుకంటి చందర్ గురువారం నిర్వహించిన ర్యాలీ విజయోత్సవ శోభాయాత్రను తలపించింది. తిలక్ నగర్ డౌన్ లోని ఆయన ఇంటి నుండి మొదలుకొని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం, లక్ష్మీనగర్, ఖని ప్రధాన చౌరస్తా, మున్సిపల్ టి జంక్షన్ వరకు ప్రధాన రహదారులన్నీ రెప రెపలాడుతున్న జెండాలతో గులాబీ మయమయ్యాయి. చౌరస్తా నుండి ఎటుచూసినా నలువైపులా కనుచూపుమేర కార్యకర్తలు, జనంతో కిక్కిరిసిపోయాయి. ముందుగా తన నామినేషన్ ను పురస్కరించుకొని స్టేడియం పక్కనున్న జయదుర్గా దేవి ఆలయంలో రాష్ట్ర మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్, స్నేహలత దంపతులతోపాటు జనగామలోని త్రిలింగ రాజరాజేశ్వర స్వామి దేవాలయం, సుందిల్లలోని శ్రీ లక్ష్మీ నరసింహ దేవాలయం, గోదావరిఖనిలోని శ్రీ కోదండ రామాలయం, ప్రాంగణంలోని శివాలయం, అయ్యప్ప దేవాలయం, పవర్ హౌజ్ కాలనీలోని కాశీ విశ్వేశ్వరాలయం, 37వ డివిజన్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాలలో చందర్ ప్రత్యేక పూజలు చేసారు. తల్లిదండ్రుల ఆశీస్సులు తీసుకున్నారు. తిలక్ నగర్ డౌన్ లోని తన ఇంటి నుండి వేలాదిమంది బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, మహిళలు, అభిమానులు వెంటరాగా, డప్పులు, బ్యాండు మేళాలు, మంగళ వాయిద్యాలు, ఒగ్గుడోలు బృందాలు, బతుకమ్మలు, మహిళల కోలాట నృత్యాలు, రామక్కపాటకు లయబద్దంగా నృత్యం చేస్తున్న కళాకారులు, యువకులతో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఏర్పాటు చేసిన నామినేషన్ మహోత్సవ ఆశీర్వాద సభకు ప్రత్యేక వాహనంలో ర్యాలీగా తరలివెళ్లారు. దారి పొడుగునా..అడుగడుగునా మహిళలు మంగళ హారతులతో, పూలు చల్లుతూ ఆయనకు ఘన స్వాగతం పలికారు. స్టేడియం గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన నామినేషన్ మహోత్సవ ఆశీర్వాద సభా వేదికపై హిందూ పురోహితులు, ముస్లిం మౌల్వీలు, క్రైస్తవ ఫాస్టర్ లు చందర్ కు దైవ ఆశీర్వచనాలు అందజేశారు. సభకు హాజరైన ప్రజలనుద్దేశించి ప్రసంగించిన అనంతరం ఆయన చౌరస్తాలోని అమర వీరుల స్తూపానికి నివాళులర్పించారు. గాంధీ విగ్రహానికి, మున్సిపల్ టి జంక్షన్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఎన్టిపిసి టిటిఎస్ లోని నామినేషన్ కేంద్రానికి తరలివెళ్లారు. మొత్తానికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ నామినేషన్ ర్యాలీ విజయోత్సవ శోభా యాత్రను తలపించింది.



## అదిలాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో రగులుతున్న పోరు

**మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి పోరుకు సిద్ధం**

**ఎమ్మెల్యే పదవికి నామినేషన్ భారీ ర్యాలీగా వెళ్లి దాఖలు చేయనున్నారు**

అదిలాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలిసి ప్రస్తుత అసెంబ్లీ ఎన్నిక బరిలో ఉన్న కంది శ్రీనివాస్ రెడ్డి ను టికెట్ కేటాయించిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మరియు అధిష్టానం పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ సీనియర్ నాయకులు అందరూ ఏకమై ఆదిలాబాద్ మార్కెట్ మాజీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి పేరును ప్రస్తావించారు కంది శ్రీనివాస్ రెడ్డి కి వ్యతిరేకంగా బరిలో అల్లూరి సంజీవరెడ్డి ఎమ్మెల్యే పదవికి బరిలో దించనున్నారు. అదిలాబాద్ జిల్లా డి సి సి అధ్యక్షుడు సాజిద్ ఖాన్ మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అసత్యపు ప్రచారాలు మానుకోవాలని అన్నారు అదిలాబాద్ టీపీసీసీ మాజీ జనరల్ సెక్యూరిటీ, గండ్రత్ సుజాత మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డి, డిమాండ్ చేశారు. అదిలాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా కంది శ్రీనివాస్ రెడ్డికి అవకాశం ఇవ్వాలని దివంగత నేత మాజీమంత్రి రామచంద్ర రెడ్డి చెప్పినట్లు రేవంత్ రెడ్డి చేసిన అసత్యపు వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గతంలో మీడియాతో మాట్లాడిన వీడియోను చూపించారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి డబ్బులు ఉన్న వారు, ఆర్ఎస్ఎస్ బావజలం కలిగిన వారికి కాంగ్రెస్ పార్టీ టికెట్లు నిరాకరించలేక దేనిపై ఆశపడి టికెట్టు కేటాయించారని ఆరోపించారు.

## ప్రతిపక్ష అభ్యర్ధులపై దర్యాప్తు సంస్థలను దాడులు హేయం

**ఎన్ని కుయుక్తులు పన్నినా పదికి పది స్థానాలు గెలుచుకుంటం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా**

**పొంగులేటి, తుమ్మల ఇండ్లపై దాడులకు నిరసనగా సిపిఐ ఆధ్వర్యంలో నిరసన**



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : ప్రతిపక్ష అభ్యర్థులపై దర్యాపు సంస్థలను ఉసిగొల్పడం హేయమైన చర్య అని, బిజెపితో అంతర్గత ఒప్పందం చేసుకున్న బిఆర్ఎస్ పోద్బలంతోనే దాడులు జరుగుతున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్టమెంట్ సభ్యులు తుమ్మల నాగేశ్వర్రావు ఇండ్లపై ఐటి దాడులను నిరసిస్తూ గురువారం సిపిఐ జిల్లా కార్యాలయం ఆవరణలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ కు ఓటమి బయం పట్టుకుందని, ఈ ఓటమి భయంతోనే బీజేపిని ఆశ్రయించి దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. నామినేషన్ చివరి దశకు చేరుకున్న పరిస్థితిలో ఐదేండ్లు గుర్తు రాని ఆరోపణలు ఎన్నికల సమయంలో గుర్తుకు వచ్చాయా అని ప్రశ్నించారు. ఎన్ని కుయుక్తులు పన్నినా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు గెలుసుకుంటామని స్పష్టం చేశారు. తక్షమే దాడులు నిలిపివేసి ప్రజాస్వామ్య పద్ధతిలో పోటీ పడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బందెల నర్సయ్య, వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, భాగం మహేశ్వర్రావు, పల్నాటి ప్రశాంత్, గోవిందు, కాంగ్రెస్ నాయకులు బాలప్రసాద్ పాసి, శివ, కోరి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని చేస్తే.. సేవకుడిగా ఉండి పనిచేస్తా: లింగాల కమల్ రాజు

**సామాన్యుడు ప్రజా ప్రతినిధి అయితేనే మధిర ప్రజలకు మేలు**

**మధిరలో గులాబీ జెండా ఎగరవేస్తాం**

**విలేకర్ల సమావేశంలో మధిర బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు**




మధిర నవంబర్ 9 వాయిస్ టుడే ప్రతినిధి: సామాన్య కుటుంబాలనుంచి వచ్చిన తాను ఈ ప్రాంత ప్రజల కష్టసుఖాలు సమస్యలు తెలిసిన వానిగా మరోసారి మీ ముందుకు వచ్చానని తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే మీలోనే ఉంటూ మీకోసం పనిచేస్తానని, ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధిలో భాగస్వామినౌతానని మధిర బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు ప్రజలను అన్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ది సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో ఈ సారి జరగబోయే ఎన్నికల్లో ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిగా తన పట్ల ప్రజలు మద్దతుగా నిలవనున్నారని అన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి మధిరకు చేసింది శూన్యమని, కనీసం ప్రజలకు అందుబాటులో కూడా లేరని అన్నారు. భట్టి విక్రమార్క మాయమాటలు మధిర నియోజకవర్గ ప్రజలు నమ్మరని ఆయన తెలిపారు. మధిర నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందో లేదో భట్టి విక్రమార్క చెప్పాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రతిపక్షాలకు అవకాశాలు ఇవ్వకుండా అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. వాటిని బట్టి విక్రమార్కు తానే పోరాడి సాధించినట్లు చెప్పుకోవటం అవివేకం అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క స్థానికంగా ఉండకపోవడంతో ప్రజల నుండి విమర్శలు రావడంతో అహంకారంతో మాట్లాడుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ తనపై నమ్మకంతో ఇచ్చిన అవకాశాన్ని నాలుగేళ్లుగా ప్రజల కోసం ఈ ప్రాంత అభివృద్ధి కోసం జిల్లా పరిషత్ చైర్మన్ గా పని చేశానని, తన పనిని విశ్వసనీయతను గుర్తించి మధిర శాసనసభ్యునిగా పోటీ చేసేందుకు తనకు మరో అవకాశాన్ని కల్పించారని లింగాల పేర్కొన్నారు. సామాన్యుడైన తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని ప్రజలు ఎంతో ఆకాంక్షతో ఉన్నారన్నారు. మూడుసార్లు అవకాశం ఇచ్చిన వ్యక్తి ఎన్నికల అప్పుడు తప్ప మిగిలిన కాలంలో కనిపించలేదని, నాలుగేళ్లుగా మీ మధ్యనే ఉంటూ మీకోసం పనిచేస్తున్న తనకు ఒకసారి అవకాశం కల్పించాలని, ఈ విషయమై ప్రజలు ఆలోచన చేయాలని ఆయన కోరారు. ఈసారి జరగబోయే ఎన్నికల్లో మధిర గడ్డపై గులాబీ జెండా ఎగుర వేద్దాం అన్న ఆకాంక్ష లక్ష్యం పార్టీ శ్రేణుల్లోనూ ప్రజల్లోనూ కనిపిస్తున్నదని ఆయన అన్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరావు మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్య నుండే లింగాల కమల్ రాజుని గెలిపించాలని ఆయన కోరారు. కమల్ రాజ్ గెలిస్తే మధిర మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. ముఖ్యమంత్రి ఇప్పటికే కొనసాగిస్తున్న సంక్షేమ పథకాలను మరింత చేరువ చేసే దిశగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆసరా పెన్షన్లతో పాటు రూ.400కే గ్యాస్ సిలిండర్ ప్రతి మహిళకు 3000 రూపాయల పెన్షన్ రైతుబంధు కింద 16 వేల రూపాయలను అందించేందుకు సిద్ధమయ్యారని ప్రజలు ఆలోచించి తమ ఓటును సద్వినియోగం అయ్యే దిశగా బిఆర్ఎస్ పార్టీకి వేయాలని కోరారు. అమలు చేస్తున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు రానున్న ఎన్నికల్లో లింగాల కమల్ రాజుని గెలిపిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డి సీసీబీ ఉపాధ్యక్షులు దొండపాడు వెంకటేశ్వరావు ఆత్మ కమిటీ చైర్మన్ గుర్రం రామారావు మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు చిత్తారి నాగేశ్వర రావు, మండల, పట్టణ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు కనుమూరి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లందులో ఆసుపత్రి ప్రారంభోత్సవం

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే9) రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఇల్లందులో గురువారం ఆస్పత్రికి ప్రారంభోత్సవం చేశారు.పట్టణంలోని మెయిన్ రోడ్డులో నెలకొల్పిన శ్రీనివాస పిల్లల ఆస్పత్రిని ఎంపీ రవిచంద్ర స్థానిక ఎమ్మెల్యే బానోతు హరిప్రియ హరిసింగ్ నాయక్, మహబూబాబాద్ జెడ్పీ ఛైర్ పర్సన్ అంగోతు బింధు, మునిసిపల్ వైస్ ఛైర్మన్ జానీపాషాలతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

## బట్టి నామినేషన్ కి జనసంద్రమైన మధిర



మధిర నవంబర్ 9 వాయిస్ టుడే ప్రతినిధి నామినేషన్ అనంతరం రెడ్డి గార్డెన్ వద్ద సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క కామెంట్స్.. మళ్ళీ మీ అందరి ఆశీస్సులతో నన్ను గెలిపించండి. మధిర ఓటుతో గెలిచే నేను మీ అభివృద్ధికి తోడ్పాడుతాం.. మధిర పౌరుషం గడ్డ.. పాలించేయవాడ లేక ప్రశ్నించే వాడిన మాత్రమే గెలిపిస్తుంది. మధిర నియోజకవర్గం నా ప్రాణం..అభివృద్దే నా ఊపిరి. రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేపట్టేనాను. ఈ రాష్ట్ర సంపదను బి.ఆర్.ఎస్ ప్రభుత్వం దోచుకుంటుంది. దుర్మాగుడు, లూటి చేసే నాయకుడు రాష్ట్రాన్ని పాలించాడు. పదేళ్లగా మీరు దోచుకున్న సొమ్మును ప్రజలకు పంచుతాం. నెలరోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది. 6గ్యారంటీ లను ఇచ్చే బాధ్యత రేవంత్ రెడ్డి, భట్టి తీసుకున్నాడు. గట్టిగా వరద రాకపోయినా మేడిగడ్డ కుంగిపోయింది. ఎప్పుడో కట్టిన నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టు చెక్కు చెదరలేదు.. ఇది కాంగ్రెస్ పార్టీ గొప్పతనం. అనేక మాయమాటలతో పదేళ్ల గా ప్రజలను మోసం చేస్తున్నారు. ఇక మీ ఆటలు సాగనివ్వము ఐదేళ్లు సీఎల్పీ నాయకుడుగా అలుపేరగకుండా తిరిగాను..ప్రజల పక్షాన పోరాడను. ఈ రాష్ట్రం అందరిదీ.. ఈ సంపద అందరికి చెందాలి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జెండాలతో పనిలేకుండా అందరికి సంక్షేమపథకాలు అందిస్తాం.



## వలసల హెూరు.. బీఆర్ఎస్ జోరు గులాబీ గూటికి వలసల వెల్లువ

**అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులవుతున్న సకలజనం**

**పార్టీలో పెద్దసంఖ్యలో చేరిక.. బీఆర్ఎస్‌కు పెరుగుతున్న మద్దతు**

**అండగా నిలుస్తున్న సబ్బండవర్గాలు**

**వైయస్సార్ పార్టీ ను వీడి బీఆర్ఎస్‌లో చేరిన ఇల్లందు నియోజకవర్గకు చెందిన నాయకుల నేతలు కార్యకర్తలు**

భద్రాద్రి కొత్తగూడెం (వాయిస్ టుడే9) గులాబీ కండువా తో సాదర స్వగతం పలికిన ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బానోత్ హరిప్రియ నాయక్ సాధారణ ఎన్నికలు వేళ ఇల్లందు నియోజకవర్గ లో గులాబీ దూకుడు కొనసాగుతున్నది. ఇల్లందు నియోజకవర్గ సభ్యురాలు బానోత్ హరి ప్రియ నాయక్ చేసిన అభివృద్ధి, ప్రగతిని చూసి ఇల్లందు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పార్టీ ఇల్లందు అధికార ప్రతినిధి నాగారపు రాములు మరియు, కాళీ చరణ్ అశోక్ మహబూబాబాద్ పార్లమెంట్ స్టీరింగ్ కమిటీ నెంబర్ బయ్యారం మండలం అధ్యక్షులు దశరధి రాములు, టేకులపల్లి మండల అధ్యక్షుడు భూక్య బాలాజీ, మరియు రోమ్ పేడ్ బండి కిరణ్ మరియు నాయకులు 200 మంది కార్యకర్తలు పార్టీ ని వీడి, ఇల్లందు పట్టణ ఎన్నికల కార్యాలయం లో ఎమ్మెల్యే హరిప్రియ గారి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. అభివృద్ధి కి మద్దతు గా వచ్చిన వైఎస్ఆర్సిపి నేతలకు గులాబీ కండువా కప్పి సాదర స్వాగతం పలికిన ఎమ్మెల్యే మాట్లాడుతూ,సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆభివృద్ధిపై ఇతర రాష్ట్రల ప్రజలు తెలంగాణ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి తెలంగాణ హయాంలో జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే గ్రామాలు తండాలు అభివృ వృద్ధి పథంలో ముందుకెళ్తున్నాయని అన్నారు.. అభివృద్ధి లో భాగస్వామ్యం అయ్యేందుకు కేసీఆర్ కు మద్దతుగా ఊరు.. వాడ ఏకం కావడం శుభ పరిణామం అన్నారు.

## ఎల్లారెడ్డి నియోజక వర్గానికి ఎన్నికల సాధారణ పరిశిలకులుగా జగదీష్, ఐ.ఏ.ఎస్.

కామారెడ్డి బ్యూరో నవంబర్ 9(వాయిస్ టుడే) ఎల్లారెడ్డి నియోజక వర్గానికి ఎన్నికల సాధారణ పరిశిలకులుకాగా నియమింపబడిన జగదీష్, ఐ.ఏ.ఎస్. అధికారి గురువారం కామారెడ్డి కి విచ్చేసిన సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లు, నామినేషన్ల స్వీకరణ గురించి కలెక్టర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ఉల్లంఘన లేదా ఫిర్యాదులను మొబైల్ నెంబరు 9108715353 ద్వారా తన దృష్టికి తెచ్చినట్లయితే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎల్లారెడ్డి నియోజక వర్గంలో ఎన్నికల సరళిని పరిశీలించేందుకు వీలుగా సమగ్ర వివరాలతో పాటు రూట్ మ్యాప్, లయజన్ అధికారి, సిబ్బందిని సమకూర్చడం జరిగిందన్నారు.